


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 208 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# రైల్వే ట్రాక్‌పై చంద్రబాబు



## -తృటిలో తప్పిన ప్రమాదం

**అక్షర విజేత, విజయవాడ**

వరద సహాయక చర్యలను పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పెను ముప్పు తప్పింది. విజయవాడ పరిధిలోని మధురానగర్‌లో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. వరదను పరిశీలించేందుకు రైలు వంతెన పైకి సీఎం వెళ్లారు. బ్రిడ్జిపై నడిచి బుడమేరు ఉధృతిని చంద్రబాబు పరిశీలించారు. రైలు వంతెనపై ఆయన నడుస్తుండగానే రైలు ఎదురుగా రావడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. చంద్రబాబుకు అతి సమీపంగా రైలు వెళ్లింది. రైలు తగలకుండా సీఎం ఓ పక్కకు నిలబడి ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. రైలు వెళ్లిపోయాక అధికారులు, భద్రతా



సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. జస్ట్ మూడు అడుగుల దూరంలో ట్రైన్ ఆగిపోవడంతో

2లో

### చంద్రబాబు
# పనితీరు ఆదర్శం

- ప్రజలను కష్టం నుంచి గట్టెక్కించేందుకు నిర్విరామ కృషి
- ప్రశంసల్లో ముంచెత్తిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి,అక్షర విజేత,**

ఏపీ ప్రస్తుతమున్న విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని మరీ శ్రమించారు. ప్రజలను కష్టం నుంచి గట్టెక్కించేందుకు నిర్విరామంగా పని చేశారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసల్లో ముంచెత్తారు. పనితనం ఆదర్శమంటూ ఆకాశానికెత్తారు. చంద్రబాబు నాయకత్వం, పాలనలో అవిశ్రాంత కృషి నిజంగా స్ఫూర్తిదాయకమని.. ప్రశంసనీయమని కొనియాడారు. అధికార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ వారసత్వంగా గత ప్రభుత్వం నుంచి వచ్చిందన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మరోవైపు ప్రకృతి వైపరీత్యం, వీటి నడుమ మీ పాలనా దక్షత, విధి నిర్వహణలో మీరు కష్టపడే విధానం స్ఫూర్తిదాయకం, అభినందనీయమని చంద్రబాబుని పవన్ కల్యాణ్ కొనియాడారు. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారూ, మీ ప్రోత్సాహకరమైన మాటలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. గత వైసీపీ ప్రభుత్వం పరిపాలనా సంక్షోభం, సంస్థాగత క్షీణత, వనరుల దోపిడీ వారసత్వాన్ని మిగిల్చింది. ఈ సవాలుతో కూడిన పరిస్థితుల మధ్య.. ఇప్పుడు అపూర్వమైన ప్రకృతి వైపరీత్యాల మధ్య, మీ నాయకత్వం, పాలనలో అవిశ్రాంత కృషి నిజంగా స్ఫూర్తిదాయకం,

2లో

### మరోమారు రంగంలోకి
# దిగిన బాబు

## ఏలూరు, బుడమేరు కాల్వల పరిశీలన



2

**విజయవాడ, అక్షర విజేత,**

నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు మరోసారి పర్యటించారు. ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వ, బుడమేరు ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బల్లకట్టుపై బుడమేరు దాటి ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో పనులపై అధికారులతో ఆయన చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాగా... భారీ వర్షాలు, వరదలతో ఏపీలో పరిస్థితి దారుణంగా ఉంది. విజయవాడలో అనేక ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యారు. ముంపుకు గురైన ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వివిధ రకాలుగా వరద బాధితులు ఆహారం, మంచి నీరు, మందులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పడవలు, హెలీకాప్టర్లు, డ్రోన్ల సాయంతో కాలనీల్లో బాధితులకు భోజనాన్ని సరఫరా చేస్తున్నారు. మరోవైపు బుడమేరు వరద నుంచి ఇప్పుడిప్పుడు బెజవాడ వాసులు కాస్త కోలుకుంటున్నారు. వరద తగ్గుముఖం

### మైలవరం ఎర్ర
# చెరువుకు గండి

- గుర్రాజుపాలెం ప్రజలు ఇళ్ళు ఖాళీ చేయాలని దండోరా



2




- టిడిపి కార్యాలయంపై దాడి కేసు
- మాజీ ఎంపి నందిగం సురేష్ అరెస్ట్

**అమరావతి,అక్షర విజేత,** టీడీపీ కేంద్ర కార్యాలయంతో పాటు చంద్రబాబు నివాసంపై దాడి కేసులో నిందితులు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, తలశిల రఘురాం, జోగి రమేష్ కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను పోలీసులు

2లో

# వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొన్నవోలు

**అమరావతి,అక్షర విజేత,**

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు. వైసిపికి చెందిన లీగల్ సెల్‌ను బలోపేతం చేయడం, పార్టీకి న్యాయ సేవలను అందించేందుకు గానూ పొన్నవోలు సుధాకర్‌రెడ్డిని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు వైసిపి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే జగన్‌కు పార్టీ నిర్మాణంలో సలహాదారుగా ఆళ్ల మోహన్‌సాయిదత్, కృష్ణా జిల్లాకు చెందిన వేణుగోపాలకృష్ణ మూర్తి వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. రాష్ట్రంలోని కులాలకు చెందిన 41 అనుబంధ సంఘాల అధ్యక్షులను నియమించారు.



## మరోమారు రంగంలోకి దిగిన బాబు

పట్టడంతో బాధితులు ముంపు ప్రాంతాల్లో భారీ ఎత్తున సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. నిన్న ఉదయానికి నాటికి రెండు నుంచి మూడు అడుగుల మేర సింగ్‌నగర్ దూర ప్రాంతాల్లో వరద మట్టం తగ్గింది. దీంతో గత మూడు రోజులుగా బిక్కుబిక్కుమంటూ గడిపిన వరద బాధితులు బయటకు వచ్చేశారు. సింగ్‌నగర్ నుంచి దూరప్రాంతాలైన కండ్రిక, ఆంధ్రప్రభ కాలనీ, రాజీవ్‌నగర్, ప్రకాష్‌నగర్, ఎల్‌బీఎస్ నగర్, రాధానగర్, డాబాకొట్లు సెంటర్, ఇందిరానాయక్ నగర్, పైపులరోడ్డు, తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా వరద బాధితులు సురక్షిత ప్రాంతాలకు పోటెత్తారు. కాగా... బాధితుల తరలింపు తక్కువగా ఉండటం వల్ల అగ్నిమాపక శకటాలు తమ పనులు నిర్వహించలేకపోయాయి. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకుల పంపిన ట్రాక్టర్లు బాధితుల రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వరద నుంచి వచ్చే బాధితులు దాదాపుగా నాలుగు నుంచి పది కిలో మీటర్ల మేర నడుచుకుని రావటంతో వారికి స్వాంతన కలిగించేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆటోలు, లారీలు, మినీవ్యాన్‌లు, ట్రాక్టర్ల వంటివి పెద్ద సంఖ్యలో నడిపాయి. పైపులరోడ్డు, గొల్లపూడి, తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి కనిపించింది.

## చంద్రబాబు పనితీరు ఆదర్శం

ప్రశంసనీయం. అటువంటి సమయాల్లో మన ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వంతో పాటు నా వ్యక్తిగత బాధ్యతగా నేను భావిస్తున్నాను. సహాయక చర్యల్లో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ వంటి శాఖలు నిర్విరామంగా పనిచేస్తున్నాయి. ఈ సంక్షోభం నుంచి మనం త్వరలోనే బయటపడతామని నేను ఆశిస్తున్నాను‘ అని పవన్ పేర్కొన్నారు.మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించినందుకు చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. అధికార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ వారసత్వంగా గత ప్రభుత్వం నుంచి వచ్చింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మరోవైపు ప్రకృతి వైపరీత్యం, వీటి నడుమ మీ పాలనా దక్ష్యత, విధి నిర్వహణలో మీరు కష్టపడే విధానం స్ఫూర్తిదాయకం, అభినందనీయం. ఇలాంటి సమయంలో మన ప్రజలను ఆదుకోవడం మన ప్రభుత్వంతో పాటుగా వ్యక్తిగత స్థాయిలో నా కనీస బాధ్యతగా భావిస్తున్నాను. సహాయ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు యుద్ధప్రతిపదికన పాల్గొంటున్నారు. త్వరలోనే మనం ఈ సంక్షోభం నుంచి బయటపడుతామని ఆశిస్తున్నాను‘ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## మైలవరం ఎర్ర చెరువుకు గండి

**అక్షర విజేత, విజయవాడ,** భారీ వర్షాల కారణంగా మైలవరం ఎర్ర చెరువుకు గండి పడింది. గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి చెరువు నిండిపోయింది. ఈ క్రమంలో టీడీపీ నేతలు కలింగం వద్ద చెరువుకు గండి పెట్టి నీరును దిగువకు వదిలి అనంతరం చెరువుకు పడిన గండిని నేతలు పూడుస్తున్నారు. ఎర్ర చెరువు నీటిని దిగువకు విడుదల చేయడంతో జి.కొండూరు మండలం గుర్రాజుపాలెం గ్రామానికి వరద ముప్పు పొంచివుంది. దీంతో గుర్రాజుపాలెం కొత్తూరులోని ప్రజలు ఇళ్ళు ఖాళీ చేయాలని పోలీసులు మైక్‌ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కొత్తూరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎర్ర, పంగిడి చెరువులను ఇరిగేషన్, పోలీస్ అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు మైలవరం నియోజకవర్గంలో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో డ్రైన్‌లు పొంగి వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. వర్షపు నీరుతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో అధికారులు ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదతో బుడమేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. చంద్రగూడెం మల్లయ్య కుంటకు గండి పడింది. కొండ వాగు ప్రవాహంతో పొందుగల చౌడు చెరువు కింద వరి పొలాలు నీట మునిగాయి. వెల్వడం వద్ద ప్రమాదకర స్థాయిలో బుడమేరు ప్రవహిస్తోంది. కాగా... ఇటు కృష్ణా జిల్లా గుడివాడ బుడమేరులో వరద ఉధృతి కొనసాగుతోంది. నందివాడ మండలంలో బుడమేరు పరివాహక గ్రామాలు జలమయమయ్యాయి. ఇళ్లలోకి వర్షపు నీరు చేరాయి. స్పీడ్ బోట్ల సహాయంతో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. పంట పొలాలు, చేపల చెరువులు బుడమేరు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయాయి. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## అజ్ఞాతంలో జోగిరమేశ్

పంపించడం జరిగింది. వైసీపీ రాష్ట్ర యువత అధ్యక్షులు పానుగంటి చైతన్య కోసం వేట సాగిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే చైతన్య పరారయ్యాడు. ఇప్పటికే మాజీ ఎంపీ నందిగాం సురేష్, విజయవాడ నగర వైసీపీ నేత అవుతు శ్రీనివాస రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మిగిలిన నిందితుల్లో ఆందోళన ప్రారంభమైంది. మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో పెట్టి మరీ పోలీసులు విచారిస్తున్నారు. జోగి రమేష్, దేవినేని అవినాష్, అప్పిరెడ్డి, రఘురామ్‌లు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి మరీ పరారయ్యారు. ఇందులో కొందరి ఆచూకీని పోలీసులు కనిపెట్టినట్టుగా సమాచారం. చంద్రబాబు నివాసంపై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ కు కూడా నిన్న ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు తిరస్కరించింది. జోగి కూడా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యారు. జోగి కోసం కూడా ప్రత్యేక బృందాలు అన్వేషణ సాగిస్తున్నాయి. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్, అప్పిరెడ్డి, నందిగాం సురేష్, తలశిల రఘురామ్ సహా మరో 14 మంది నిందితులుగా ఉన్నారు. వీరంతా తమను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే ప్రసక్తే లేదని ఏపీ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో మంగళగిరి రూరల్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేయడం జరిగింది. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నందిగం సురేష్‌పై కేసు నమోదు చేయడం జరిగింది. అయితే ఇప్పటి వరకూ ఆయన పరారీలో ఉన్నారు. సురేష్ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. హైదరాబాద్ నుంచి పారిపోయేందుకు సురేష్ ప్రయత్నం చేస్తున్నారు. సమాచారం అందుకుని హైదరాబాద్‌కు వెళ్లి పోలీస్ ప్రత్యేక బృందాలు అరెస్ట్ చేశాయి. సురేష్‌ను గుంటూరు జిల్లాకు పోలీసులు తరలిస్తున్నారు. ముందుగా ఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లే అవకాశం ఉంది. ఆ తర్వాత కోర్టులో పోలీసులు ప్రవేశపెట్టనున్నారు

# రైల్వే ట్రాక్‌పై చంద్రబాబు

ప్రమాదం తప్పినట్లయ్యింది. భారీ వర్షాల కారణంగా పొంగిన వరదలు ఇంకా విజయవాడను వీడలేదు. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ బుడమేరు వరద ప్రవహిస్తోంది. దీంతో ఇప్పటికీ సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఈ సహాయక కార్యక్రమాలను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగానే సీఎం చంద్రబాబు మధురా నగర్ రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళ్తున్నారు. ఇదే సమయంలో ట్రాక్‌పై నుంచి ట్రైన్ వస్తోంది. ఇది గమనించిన భద్రతా సిబ్బంది.. ట్రైన్ వస్తోందని, అక్కడి నుంచి వెళ్దామని చెప్పారు. మరోవైపు విషయాన్ని గమనించిన చంద్రదండు కార్యకర్తలు.. లైన్‌మెన్‌ను అలర్ట్ చేశారు. అతను ట్రైన్‌కు ఎర్రజెండా ఊపడంతో ట్రైన్ స్లో అయ్యింది. చంద్రబాబు భద్రతా సిబ్బంది ఆయన చుట్టూ సరౌండ్ అయ్యారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుబాబు కూడా చంద్రబాబు వెన్నంటి ఉన్నారు. ట్రైన్ సరిగ్గా మూడు అడుగుల దూరంలో ఆగిపోయింది. దీంతో భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.



## సిఐ అప్పన్నను ఘనంగా సత్కరించిన పాయకరావుపేట ఎమ్మార్పీఎస్ నాయకులు



**అక్షరవిజేత,పాయకరావుపేట.**
పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సిఐగా బుధవారం ఉదయం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన గంట్లాన అప్పన్నను గురువారం స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజర్గ ఇంఛార్జి గంపల చినరాజు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పోలీసు స్టేషన్లో సిఐ అప్పన్నకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి అభినందించారు. స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా తనను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు సిఐ అప్పన్న కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట మండల అధ్యక్షుడు కుందూరు కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సలికే అచ్చిరాజు, ముంజులూరి దుర్గాప్రసాద్, ఏడిద వెంకటేశ్వర నాగ సురేష్ , బొడ్డపాటి సతీష్ , గంపల రాంబాబు, దూలపల్లి నానాజీ, సారిపల్లి రాజా, గంపల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఎమ్మెల్యే నాయకర్ ఆపన్నహస్తం...

– దాతలకు పుట్టినిల్లు పశ్చిమగోదావరి జిల్లా

– 5 వేల కుటుంబాలకు సరిపడా సామాగ్రి 14 వాహనాలు ద్వారా విజయవాడకు తరలింపు జిల్లా కలెక్టరు నాగరాణి..




**అక్షరవిజేత,భీమవరం:**
నరసాపురం తెలగా కళ్యాణ మండపం నుండి విజయవాడ వరద బాధితులకు ఎమ్మెల్యే సభ్యులు నియోజవర్గం తరుపున ఏర్పాటు చేసిన బియ్యం, నిత్యవసర సరుకులు, బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు, పాల ప్యాకెట్స్, తదితర 5 వేల కుటుంబాలకు సరిపడా సామాగ్రి విజయవాడకు తరలించే 14 వాహనాలను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టరు నాగరాణి మాట్లాడుతూ 15 టన్నుల బియ్యం, టన్నులు నిత్యవసర సరుకులు, 3 టన్నులు పండ్లు కూరగా యలు, 25 వేల వాటర్ బాటిల్స్, పాల ప్యాకెట్స్ 7 వేలు, బ్రెడ్లు 6 వేలు, దుప్పట్లు, తదితర సామాగ్రి 14 వాహనాలలో 5 వేల కుటుంబాలకు విజయవాడ వరద బాధితులకు పంపించడం జరిగిందన్నారు. సాటి మనుషులుగా మనం పంపిన ఆహారం వారికి కడుపు నింపడమే కాదు వారిలో ఆత్మస్థయిర్యం మరింత పెరుగుతుందని, బాధితులను ఆదుకోవడంలో ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టరు కోరారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గం కూటమి తరుపున 14 వాహనాలలో బియ్యం, నిత్యవసర సరుకులు పండ్లు కూరగాయలు, బన్నులు పాల ప్యాకెట్స్. వాటర్ బాటిల్స్, దుప్పట్లు, తదితర సామాగ్రిని తీసుకొని విజయవాడ వరద బాధితులకు 5 వేల కుటుంబాలకు అందజేయుటకు స్వయంగా వాహనాలను తీసుకు వెళ్ళుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, తహశీల్దారు తలారి శ్రీరాజరాజేశ్వరి, డిప్యూటీ తహశీల్దారు బి సీతా రత్నం, పొత్తూరి రామరాజు, మేకల సతీష్, ఆకన చంద్రశేఖర్, వలవల నాని, నిప్పులేటి తారకరామారావు, పాలిశెట్టి సాంబ, జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమామహేశ్వరరావు, పాన్నాల నాగబాబు, బడుగు ఏసుబాబు, బందెల రవీంద్ర, కొల్లు పెద్దిరాజు, జనసేన, టిడిపి, బిజేపి నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు

**అక్షరవిజేత, రామకుప్పం:-**



ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు మండల తెదేపా అధ్యక్షులు ఆనంద్ రెడ్డి పాఠశాల కమిటీ చైర్మన్ ఈ బాలసుబ్రమణ్యం ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పటానికి పూలమాలలు వేసి ప్రజ్వలన చేశారు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మనం చదువు చెప్పే పిల్లల భవిష్యత్తు మన చేతుల్లో ఉంటుందన్నారు ఎంత విజ్ఞావంతులైన విద్యార్థులను తయారు చేస్తే సమాజమంతా బాగుంటుందన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బడుగు బలహీన వర్గాలు వారే ఉంటారని వారికి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలి అన్నారు ఒక పేద కుటుంబం ఉన్నత కుటుంబంలో ఎదగాలంటే చదువు ఎంతో ముఖ్యమని అలాంటి పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి మార్గం చూపెట్టాలని ఉపాధ్యాయలు నేటి పిల్లలను ఆదర్శంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకోవాలని అంత విశేష కృషి చేయాలని పేర్కొన్నారు పిల్లలను ఎంతో గౌరవంగా చూడాలని సూచించారు పాఠశాలలో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని ఇందుకోసం ప్రభుత్వం ఎన్ని కోట్ల నిధులైన ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు పాఠశాలను దేవాలయాలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ లక్ష్యం ఆశయం వరకు మనమందరం మెరుగైన సమ సమాజభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు పాఠశాల పుస్తకాలు యూనిఫాంలు ఇచ్చామని పేర్కొన్నారు మన జిల్లాకు మెరుగైన విద్యకు నాంది కావాలని పేర్కొన్నారు పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకోవాలని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు ఉపాధ్యాయులు ఎంతో విజ్ఞానవంతులని సమాజానికి దిక్సూచి అని అన్నారు ఉపాధ్యాయ సమాజానికి రోల్ మోడల్ అని విద్యార్థుల భవిష్యత్ తరగతిలో తీర్చి దిద్దే గురువుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని అన్నారు కొన్ని ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయని దాదాపు 12 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు టీచర్లను నియమించడం జరగలేదని దానికి కారణం ఆర్థిక అనుమతి లేదని కాబట్టి ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పాఠశాలకు ఆర్థిక అనుమతులు తీసుకువచ్చి ఉపాధ్యాయుల నియమించడంతో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చైర్మన్ ఈ బాలసుబ్రమణ్యం వైస్ చైర్మన్ మాలతి మురుగేష్ కమిటీ నెంబర్లు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో విద్యార్థులు ఆనందోత్సాహాలతో స్వయం పాలన వేడుక లు నిర్వహిం చుకొన్నారు. విద్యార్థిని , విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదులలో విద్యను బోధించారు. సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి టెంకాయలతో పూజలు నిర్వహించారు. ఎంఈఓ వెంకట్ రమేష్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి కే వన్నె తెచ్చారని కొనియాడినారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని తెలిపారు ఈ రోజు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాఠ్యాంశాలు బోధించడం చాలా గర్వంగా ఉందని ఆనందాలను వెళ్ళబుచ్చారు. పాఠ్యాంశాలు బోధించడం ఒక గురువులకు మాత్రమే సాధ్యమని పాలశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేయడం ఒక వరం అన్నారు. మాజీవితంలో తల్లిదండ్రులను, గురువులను ఎప్పటికీ మరువబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా కాణిపాక వినాయకుని బ్రహ్మోత్సవాలు...

- ఉదయం 3 గంటలకు అభిషేకం, రాత్రి పది గంటల వరకు దర్శనం
- వినాయక చవితి రోజున అన్ని అర్జిత సేవలు రద్దు
- లక్ష మంది పైగా రానున్న భక్తులు.. ఏర్పాటు చేసిన అధికారులు
- ఈవో గురు ప్రసాద్ ఏర్పాట్లపై ప్రత్యేక పర్యవేక్షణ

**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో (కాణిపాకం)**


దేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కాణిపాక దేవస్థానం బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 7 నుంచి 27 వరకు ఘనంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు, స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి ఆలయ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ క్రమంలో కాణిపాక దేవస్థానం రంగవల్లులు, విద్యుత్ దీపాలంకరణలతో ప్రత్యేకంగా ముస్తాబవుతోంది. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలైన మనికంటేశ్వర స్వామి ఆలయం, వరదరాజ స్వామి ఆలయం ప్రత్యేకంగా అలంకరణలు గావిస్తున్నారు. వినాయక చవితి రోజున లక్ష మంది భక్తులు రానున్న నేపథ్యంలో వారికి ఎలాంటీ అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. వినాయక చవితి రోజున ఉదయం 3 గంటలకు ప్రత్యేక అభిషేకం అనంతరం రాత్రి 10 గంటల వరకు సర్వదర్శనం భక్తులకు కల్పించనున్నారు. ఆరోజున అర్జీత సేవలు పూర్తిగా రద్దు చేశారు. లడ్డు ప్రసాదాలు, పులిహోర ఇతర ప్రసాదాలు కొరత రాకుండా సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ కేంద్రాలను ఆలయ పరిసరాలు ఏర్పాటు చేసి అధికారులకు సూచనలు ఇచ్చారు. దేవస్థానం నలువైపులా సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రత్యేక సూచనలు కల్పించారు. ఈనెల ఎనిమిదో తేదీన ధ్వజారోహణంతో మూషిక పటాన్ని ఎగురవేసి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానం పలకనున్నారు. ప్రధానంగా స్థానిక ఉబయదారులు ప్రత్యేక వాహన సేవలు నిర్వహించనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్వామివారి అలంకరణలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి గురు ప్రసాద్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై స్థానిక అధికార యంత్రాంగం కృషి చేస్తోంది.

వాహన సేవల వివరాలు : సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి, పుష్పకావళ్లు, రాత్రి గ్రామోత్సవం 8వ తేదీన ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం, 9వ తేదీన పగలు నెమలి వాహనం, రాత్రి బంగారు నెమలి వాహనం, 10 వ తేదీన మూషిక వాహనం, 11వ తేదీన పగలు చిన్న శేష వాహనం, రాత్రి పెద్దశేష వాహనం, 12వ తేదీన పగలు చిలుక వాహనం, రాత్రి వృషభ వాహనం, 13వ తేదీన గజ వాహనం, 14వ తేదీన రథోత్సవం, 15వ తేదీన తిరు కళ్యాణం, అశ్వ వాహనం, 16వ తేదీన ధ్వజ అవరోహణం, వడఏత్తు ఉత్సవం , ఏకాంతసేవ ఉత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. అలాగే ప్రత్యేక ఉత్సవాలు 17వ తేదీన అధికార నంది వాహనం, 18వ తేదీన రావణబ్రహ్మ వాహనం, 19వ తేదీన యాలి వాహనం, 20వ తేదీన విమానోస్తవం, 21వ తేదీన పుష్ప పల్లకి, 22వ తేదీన కామధేను వాహనం , 23వ తేదీన సూర్యప్రభ వాహనం, 24వ తేదీన చంద్రప్రభ వాహనం, 25వ తేదీన కల్పవృక్ష వాహనం, 26న పూలంగి సేవ, 27న తెప్పోత్సవ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగింపు ఉంటాయని తెలియజేశారు.

## తిరుపతి ,చిత్తూరుల నుంచి ప్రత్యేక బస్సులు...

హైదరాబాదు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు తిరుపతి చిత్తూరుల నుంచి ప్రతి పది నిమిషాలకు ప్రత్యేక బస్సు సర్వీస్ లను నడపనున్నట్లు అధికారులు తెలియజేశారు. హైదరాబాద్ నుంచి రైల్లో వచ్చే వారికి వెంకటాద్రి ఎక్స్ప్రెస్ చిత్తూరు వరకు అందుబాటులో ఉంటుంది.

- కాణిపాక వినాయకుని నమూనా చిత్రం
- కాణిపాక దేవస్థానం ఈవో గురు ప్రసాద్
- ఆలయం వద్ద జరుగుతున్న ప్రత్యేక ఏర్పాట్లు











# గురువులను సత్కరించిన పూర్వపు విద్యార్థులు

**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం యర్నగూడెం శ్రీ బొల్లిన గంగరాజు జడ్పీ హైస్కూల్ 1986-87 పదవతరగతి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువర్యులు విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు కొయ్యలమూడి వెంకటరత్నం కాశీరత్నం దంపతులను ఘనంగా సత్కరించారుతమకు విద్య అందించడమే కాకుండా క్రమశిక్షణ వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పారదర్శకత నిర్ధారణ వంటివి ఆచరిస్తూ ఆచరింప చేసేవారని ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు గుర్తుకు చేసుకొన్నారు



## యర్నగూడెం జూనియర్ కళాశాల ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం యర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనగ నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తిలో అత్యంత సేవలు అందించిన విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు కొయ్యలమూడి వెంకటరత్నం కాశీరత్నందంపతులను ఘనంగా సన్మానించారుద.వెంకటరత్నం మాస్టారు విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించే దిశగా వారిభవితకోసం నిరంతరం శ్రమించి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయంగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ ఛత్రపతి శివాజీ వెంకటరత్నం మాస్టారుని కొనియాడారుజాతి భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేయగల గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనని విద్యార్థులు ఉపాధ్యాయులు పట్ల గౌరవభావం కలిగి ఉండటమే కాకుండా వారి బోధనలు స్వీకరించి ఉన్నత స్థితికి చేరుకోవాలని విద్య పట్ల నిర్లక్ష్యం తగదని శ్రీనివాస్ అన్నారుకార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గద్దె శ్రీనివాస్, కమిటీ సభ్యులు దుగ్గిరాల వీరసత్యం, కళాశాల ప్రిన్సిపాల్ ఛత్రపతి శివాజీ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణలంక - రణధీర్ కాలనీలో కొవ్వూరు మున్సిపాలిటీ సిబ్బంది సేవలు

### పర్యవేక్షించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**అక్షర విజేత, కొవ్వూరు**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంకొవ్వూరు మున్సిపాలిటీ నుండి సుమారుగా 30 మంది విజయవాడ వచ్చి వరద బాధితుల కోసం విజయవాడ 20 డివిజన్ కృష్ణలంక రణధీర్ కాలనీలలో వరద బాధితులకు సేవ చేస్తున్నారు గురువారం ఆ ప్రాంతంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు పర్యటించి వారిని కలిసి అన్ని సౌకర్యాలు ఉన్నాయో లేదో తెలుసుకుని ఏదైనా సమస్యలు ఉంటే తక్షణమే నాకు తెలియజేయాలంటూ దాన్ని నేను పరిష్కరిస్తానని హామీ ఇవ్వటం జరిగింది.

## విజయవాడ వరద బాధితులకు మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**అక్షర విజేత, కొవ్వూరు**

విజయవాడ 20వ డివిజన్ కృష్ణలంక - రణధీర్ నగర్ లో . కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పర్యటిస్తూఅనుక్షణం ప్రజలను అప్రమత్తం చేస్తూ వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తూవరద బాధితులకు మెడిసిన్స్ పంపిణీ చేస్తున్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు

# ప్రధానోపాధ్యాయునికి ఘన సత్కారం చేసిన బ్యాంక్ ఆఫ్ బరోడా

**అక్షర విజేత, దేవరపల్లి**

గురుపూజోత్సవ సందర్భంగా దేవరపల్లి మండలం యర్నగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖవారు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వూబా చంద్రరావుని ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా బ్యాంకు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గుడివాడ సురేంద్ర కుమార్ నాయుడు మాట్లాడుతూ విద్య ద్వారా మాత్రమే వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని సబబు బేసబబులు గ్రహించే శక్తి సామర్థ్యాలు వివిధ రంగాల్లో నైపుణ్యాలు జీవన సార్థకత సాధించాలంటే అందుకు సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని పాఠశాల తరగతి గదుల్లోనే జాతి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని తెలిపిన భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతి యావత్తూ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటుందని సురేంద్ర తెలిపారుకార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**అక్షరవిజేత. నంద్యాల :**

నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శారద విద్యాపీఠం పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు భవిరిశెట్టి శ్రీకాంత్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన 5 మంది ఉపాధ్యాయులకు లయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాలను శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ పటానికి పూల మాల తో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాఠశాల అధ్యక్షులు డాక్టర్ గెలిచి సహదేవుడు, లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిల్ల నాగ రాజు శారద విద్యా పీఠం ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ పాల్గొన్నారు. విరూపాక్ష రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను,ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని వివరించారు. డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉన్నదని,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దితే దేశ భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్ కోశాధికారి మామిల్ల నాగరాజు జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్మన్ లు భవిరిశెట్టి శ్రీకాంత కశెట్టి చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు సభ్యులు మేడం చంద్రశేఖర్పాఠశాల కమిటీ సభ్యులు



విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారులయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కార గ్రహీతలు శారద విద్యా పీఠం పాఠశాల ఉపాధ్యాయులు నారాయణ ఇసుకపల్లి ఎంపీ యు పి ఆంగ్ల ఉపాధ్యాయురాలు సుజాత రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హిందీ ఉపాధ్యాయురాలు నజిమా బేగమ్ గోస్పాడు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మద్దులేటి గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయురాలు షేక్ బేగం. పురస్కార్ గ్రహీతలు లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. తాము మరింత మెరుగైన ఉపాధ్యాయ సేవలు అందించడానికి ఈ పురస్కారం ప్రోత్సాహంఅందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు బవిరిసెట్టి శ్రీకాంత్ సౌజన్యంతో నిర్వహించారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ

**అక్షర విజేత, దేవరపల్లి**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్డ్ ఇండియా స్వచ్ఛంధ సంస్థ రెండు తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

సంస్థ ప్రధాన కార్యాలయం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో గురుపూజోత్సవ సందర్భంగా విద్యారంగంలో ఎనలేని కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కొయ్యలమూడి వెంకటరత్నం మాస్టారు మొల్లా లక్ష్మీ భాయ్ టీచర్ నల్లజర్ల శేషయ్య మాస్టార్లను ఘనంగా సత్కరించారుఉపాధ్యాయుల సేవలు మరపురావనివని సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత విలువైనదని బతుకులను శాసించేది విద్యమాత్రమేఅని గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడం జాతి ఔన్నత్యాన్ని పెంపొందించడం ఉపాధ్యాయుల వల్ల మాత్రమే సాధ్యమని అటువంటి ఘనత ప్రతి ఉపాధ్యాయుని సొంతమని పార్డ్ ఇండియా వ్యవస్థాపకులు బివి స్వామి అన్నారు కార్యక్రమంలో సంస్థ సభ్యులు దేవరాజు అచ్యుతరావు, ధూళిపూడి రవీంద్ర, సోమశెట్టివెంకటరావు, బళ్ల రామచంద్రరావు, బేతాల దుర్గా భవాని, గాలింకి హేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# విశ్రాంత ఉద్యోగులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం





**అక్షర విజేత, దేవరపల్లి**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండల శాఖ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. సభకు పప్పు వెంకట రామారావు అధ్యక్షత వహించారు. కేశిరాజు సీతారామయ్య భారతి దంపతులను, యలమాటి సత్యనారాయణ అనంతలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానం అందించడమే కాకుండా వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతారన్నారు. బల్ల సూర్య చక్రం మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ని అందరు ఆదర్శంగా తీసుకోవాలి అన్నా రు. ఉత్తమ పౌరులను ఉత్తమ సమాజాన్ని నిర్మించేది ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ కుటుంబ సభ్యులు వీరవల్లి శేష మని, సుగుణలత, మట్టపర్తి నాగరత్నం, నరహరిశెట్టి లక్ష్మీ ప్రసాద్, గుమ్మడి ప్రసాదరావు, మానవతా బాధ్యులు కేశిరాజు రాజకుమార్ తీగల లక్ష్మీనారాయణ బాలోత్సవ కమిటీ ఉండవల్లి కృష్ణారావు కూచిపూడి సత్యనారాయణ నల్లమాటి లలిత జలజాక్షి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

# జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి డీఈవో కే వాసుదేవరావు చేతులు మీదుగా



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి ఎంపీపీ ఎస్ స్పెషల్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రేగాని రామకృష్ణకు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతిచేతుల మీదుగాఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని గురువారం రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రం నందు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును దేవరపల్లి ఎం.పి. పి. ఎస్, స్పెషల్ స్కూల్ ఉపాధ్యాయులు రేగాని రామకృష్ణ స్వీకరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ,డి. ఈ. ఓ కె.వాసుదేవరావు . తదితర ఉపాధ్యాయులు. పాల్గొన్నారు.

## దేవరపల్లి భూపతి రాజు విద్యాసంస్థల్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

## విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించాలి

# కళాశాల ఏవో డి ఆనంద్ ప్రసాద్




అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో ఉన్న బిహెచ్ఎస్ఆర్ అండ్ వి ఎల్ డిగ్రీ పిజి ఆనంద్ ఇంటర్ కళాశాలలో గురువారం డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ బీడీ ఎన్ కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల పరిపాల నా అధికారి (ఏవో) డి ఆనంద్ ప్రసాద్ విద్యార్థ లను,అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూఅధ్యాపకులు సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకునివిద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని కోరారు. అలాగేవిధ్యార్థులునూతన విద్యావిధానానికి అనుగుణంగా తర్ఫీదు పొందాలన్నారు లోను, మిమ్మలను మంచి ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దడంలో మా ప్రయత్నం ఎప్పటికీ కొనసాగుతుందని, విద్యార్థులందరూఉన్నత స్థానాన్నిఅదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి కిరణ్ కుమార్, పి. నాగేశ్వరరావు, ఎస్ వెంకటేష్, పి కరిష్మా, కే సరళ, బి అనూష తదితర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## విజయవాడ వరద బాధితులకు సహాయం

## అందిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు





**అక్షర విజేత, దేవరపల్లి**

విజయవాడ వరద బాధితుల సహాయార్థంమూడవరోజు వరద బాధితులకు అండగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం విజయవాడలోని 21వ డివిజన్లో వరద బాధితులకు ఆహారం పండ్లు, పాలు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ వరద బాధితులు అధైర్యపడవద్దని ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు.

# నెల 7 నుండి గణపతి నవరాత్రులు

**అక్షరవిజేత, శ్రీశైలం :**
శ్రీశైల మహాక్షేత్రం లోక కళ్యాణం కోసం వినాయకచవితి పురస్కరించుకుని ఈనెల 7 నుంచి 16 వరకు గణపతి వరాత్రోత్సవాలు నిర్వహించ బడనున్నాయి. ఆలయప్రాంగణంలోని రత్నగర్భగణపతిస్వామి వారికి మరియు శ్రీశైలం సమీపంలోని సాక్షిగణపతిస్వామివారికి మరియు యాగశాలలో వేంచేబు చేయించనున్న గణపతిస్వామివారి పంచలోహమూర్తికి ప్రతినిత్యం వ్రతకల్పవిశేషార్చనలు నిర్వహించ బడతాయి. అదేవిధంగా శ్రీ సాక్షిగణపతి ఆలయం వద్ద మృత్తికా గణపతిని మట్టితో చేసిన వినాయకుని విగ్రహాన్ని కూడా నెలకొల్పి ఉత్సవ సమయంలో ప్రతీరోజు వ్రతకల్పపూర్వకంగా పూజాదికాలనునిర్వహించడం జరుగుతుంది. శనివారం వినాయకచవితి రోజున ఉదయం గం. 8.10ల నుండి ఈ గణపతి నవరాత్రోత్సవాలు ప్రారంభించబడుతాయి.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..

## దేశానికి బాధ్యత గల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే..

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం మండలంలోని స్థానిక కే.టీ.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ రఘురామమూర్తి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గురుపూజోత్సవంగా జరుపుకుంటామని గురువు ఒక ఆదర్శ వ్యక్తి, ఒక ప్రేరణ, శిష్యున్ని విలువలు కలిగిన వ్యక్తిగా మార్చడంలో ప్రధాన భూమిక ను పోషిస్తాడని ఈ విషయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప గురువుగా భావించాలని ఆయన ఉపాధ్యాయ వృత్తి కలిగిన వారందరికీ ఆదర్శప్రాయులని ఆయన అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో కూడా పనిచేయడం మనకు గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున్ మాట్లాడుతూ అన్ని వృత్తులలో బోధనా వృత్తి చాలా ఆనందాన్ని కలిగిస్తుందని అందుకే ఈ కళాశాలకు గురుపూజోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినప్పుడు ఆనందంతో అంగీకరించి ఇక్కడికి వచ్చి గురువు యొక్క గొప్పతనాన్ని చెప్పుతున్నందుకు మరెంతో సంతోషమని అన్నారు. ఇక్కడ పని చేస్తున్న రోజుల్లో గమనించిన విషయం సుదూర గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థిని, విద్యార్థులువచ్చి , రాయదుర్గం పట్టణం నుంచి మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ కళాశాలకు వచ్చేవారని అయితే ఎప్పుడు కూడా ఒక్క ఈవ్ టీజింగ్ కేసు కూడా నమోదు కాలేదని ఇది నిజంగా ఇక్కడి పిల్లలు క్రమశిక్షణను తెలియజేస్తుందని తెలిపారు అధ్యాపక బృందం విద్యార్థి జీవితంలో, సమాజంలో గురువు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు లక్ష్మీనారాయణ,పరిషా, బాలా నరసింహులు , గురుమూర్తి, బాబు, దేవదాసు ,పాలరాజు నాగమణి, లీలావతి ఎన్.ఎస్.ఎస్ డి. నారాయణ దొడ్డ నాగప్ప , కోదండ రాములు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.






# కార్మికుల ఇచ్చిన పనిష్మెంట్లను రద్దు చేయాలి

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం మండలంలోని ఆర్టీసీ డిపో డిఎం సురేష్ బాబుకి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడీసీలను సప్లింగ్ చేయాలి.
ఒకే యూనియన్ కు కొమ్ముకాస్తున్న డిఎం మరియు ఏఎంఎఫ్ తీరు మారాలి.
ఇంక్రిమెంట్లను సకాలంలో కలపాలి చెన్నై మరియు శ్రీశైలం రూట్లను సర్వే చేసి కిలోమీటర్లు పిక్సెప్ట్ చేయాలి. కే ఎం పని పేరుతో డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేయడం మానాలి కొత్త చాటును వేయాలి. కేవలం ఒక ఎన్ఎంయు నాయకుల కోసమే సర్వీస్ లోని తిప్పడం మానాలిఇంకా చాలా సమస్యల పైన మేనేజ్మెంట్ కు తెలియజేశారు
సమస్యల పై ప్రెసిడెంట్ బి భాష, మరియు అరుణ్ కుమార్, గ్యారేజ్ నందు ఎం ఆదినారాయణ ఆయన మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల పైన ఇచ్చిన అన్ పనిష్మెంట్లను రద్దుచేయాలని ఎంప్లాయిస్ యూనియన్వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ వలి, డిపో సెక్రెటరీ అసిస్టెంట్ రామలింగ డిమాండ్ చేశారు గురువారం పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు ఎమ్ ఎఫ్ తీరుపై గేట్ వద్ద ధర్నా నిర్వహించారుఈ కార్యక్రమంలో టి ఐ త్రి ఉమాపతి, ఎడిసి ఎల్లప్ప శ్రీరాములు,రాధాకృష్ణ సిద్ధ,రతీఫ్ రెడ్డి,అత్యధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# వరద బాధితుల సహాయార్థం రూ.1.50 లక్షల విరాళం

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**
ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మండలం మూలపాడు గ్రామానికి చెందిన గౌరిజాల హరిశ్చంద్రరావు (చిన్నబ్బాయి) వారి ధర్మపత్ని గౌరిజాల అనసూయమ్మ వారి కుమారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరిజాల సాంబశివరావు (చిన్ని) వరద బాధితుల సహాయార్థం రూ. 1.50 లక్షల విరాళం అందజేశారు. ఈ సొమ్మును మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు కి నగదు రూపంలో గురువారం గొల్లపూడిలో అందజేశారు. ఇందులో రూ. 1 లక్ష మైలవరం నియోజకవర్గంలోని వరద బాధితుల కోసం కాగా, రూ. 50 వేలు తన స్వగ్రామమైన మూలపాడు గ్రామంలోని బాధితుల కోసం వెచ్చించాలని సూచించారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో తన వంతు సాయం అందించిన చిన్ని ని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు ప్రత్యేకంగా అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సొమ్మును వెంటనే నియోజకవర్గ స్థాయిలో, గ్రామస్థాయిలో వరద బాధితుల సహాయం కోసం వెచ్చించాలని నిర్వాహక లకు ఎమ్మెల్యే కేపి అందజేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో తన వంతు సాయం అందించానని, చైతన్యంతో అందరి ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవడానికి విరాళాలు విరివిగా అందజేయాలని తెదేపా నాయకులు,చిన్ని, వరద బాధితులకు, సహాయం చేయాలని కోరారు.



## రేగాని రామకృష్ణకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

### అభినందించిన తోటి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు




అక్షర విజేత, దేవరపల్లి
దేవరపల్లి మండల పరిషత్ స్పెషల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగాని రామకృష్ణకు ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబరు5న తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఆనం వెంకటేశ్వరరావు కళా కేంద్రంలో తూర్పుగోదావరి కలెక్టర్ పి.ప్రశాంతి, అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి చేతులమీదుగా ఈరోజు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా. మండలము లోని యుటిఎఫ్ నాయకులు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,మిత్రులు అభినందించారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు మృతి



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**
ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం కిలేశపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొప్పులపూడి రమేష్ బాబు అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు గురువారం ఉదయం కిలేశపురంలోని రమేష్ బాబు నివాసానికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. రమేష్ బాబు,మృతి పార్టీకి తీరని లోటని వ్యాఖ్యానించారు పాల్గొన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఏ ఎల్ పద్మావతి



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ గా ఏ ఎల్ పద్మావతి పదవీ బాధ్యతలు చేపట్టారు. రాయదుర్గం సిడిపిఓ గా ఉన్న ప్రభావతమ్మ ఇటీవల పదవీవిరమణ పొందడంతో మడకశిర నియోజకవర్గం గుడిబండ ప్రాజెక్టు లో సిడిపిఓ గా విధులు నిర్వహిస్తున్న పద్మావతి ని ఉన్నతాధికారులు ఇటీవల రాయదుర్గం కు బదిలీ చేశారు. దీంతో ఆమె గురువారం ఉదయం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇదే ప్రాజెక్టు లో 1983 లో అంగన్వాడీ కార్యకర్తగా విధుల్లో చేరి 13 సంవత్సరాల తర్వాత గ్రేడ్ - 2 సూపర్వైజర్ గా పదోన్నతి పొందారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టులలో సూపర్వైజర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 2023 లో మరోసారి పదోన్నతి పొంది సిడిపిఓ గా గుడిబండ ప్రాజెక్టు లో బాధ్యతలు చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచలుగా పదోన్నతి పొంది ఇదే ప్రాజెక్టులో ప్రస్తుతం సిడిపిఓ గా బాధ్యతలు చేపట్టడం తనకు సంతోషంగా ఉందని పద్మావతి అన్నారు. తన భాద్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని, విధినిర్వహణలో తనతో అందరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## నరసాపురంలో ఘనంగా ఉపాధ్యాయల దినోత్సవం

**అక్షర విజేత,విస్సన్నపేట** ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం నర్సాపురం బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖుడు, టీడీపీ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల ను విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. గ్రామ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అనంతరం నరసాపురం లో ఉన్న అన్ని పాఠశాలల మరియు గురుకులంలోని ప్రధాన మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. డి. ఓ వెంకట రమణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# గురుపూజోత్సవం వేడుకల్లో గురువులను సత్కరించిన :-ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం మండల పరిధిలోని టెక్స్ టైల్ పార్క్ వద్ద ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత మెగా డిఎస్సీ సెంటర్ లో గురు పూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు పలువురు సీనియర్ ఉపాధ్యాయులను ఎంఈఓ నాగమణి, వెంకట రమేష్ లతో కలిసి ఎమ్మెల్యే కాలవ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజశ్రేయస్సు కోరే ప్రధాన వ్యక్తి ఉపాధ్యాయుడేనని అన్నారు. అంతేకాదు నవభారత నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర ఎనలేనిదని అన్నారు. ఒకరిద్దరి ఉపాధ్యాయులు చేసే వెకిలి చేష్టలతో ఉపాధ్యాయ వృత్తికి కలంకం వచ్చే విధంగా ఉంటందన్నారు. చాలామంది ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. అందుకే సమాజం, దేశం అభివృద్ధిబాటలో నడుస్తుందని అన్నారు.







# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**రామసముద్రం సెప్టెంబర్5 అక్షర విజేత.**

ఉపాధ్యాయ వృత్తి కి వన్నె తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణ జన్మిదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే గురు పూజోత్సవాన్ని మండలం లోని పాఠశాలలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల ను సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందించారు. మండలం లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలాలకు సంబంధించి ఆర్.బీబీ, చాంగలరాయాచారి,సరస్వతి దేవి, ఈ .నరసింహులు ఎం.కేశవకుమార్, బి జ్యోతి, పి మనోహర్ రాజు , వి, దివాకర్ జెడ్పీ హైస్కూల్ కు సంబంధించి ఎం .నాగరత్నమ్మ,ఎం.గాయత్రీ, ఎస్.అఫ్రోజ్,వి.ఈ. శాంతకుమారి, ఎస్.బాలాజీ,పద్మావతమ్మ,కె.ప్రభాకర్ రావు , ఏపి మోడల్ స్కూల్ కు చెందిన కేపీ నాగరాజు పి జి టి ఎకనామిక్స్ జిల్లా స్థాయిలో ఉత్తమస్కౌట్ ఉపాధ్యాయునిగా అవార్డు,జి. విజయలక్ష్మి, కాస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ మస్తాన్ బీ లు ఉత్రమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపిక అయినట్లు ఎం ఈ ఓ హేమలత తెలిపారు. వీరికి మదనపల్లెలో జరిగిన గురుపూజోత్సవం సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాష



చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ, గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.**

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు.**

**అక్షర విజేత, గోకవరం.**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్రని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ, గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనలోని అజ్ఞానమనే చీకటిని తొలగించి, మన భవిష్యత్తు కోసం కృషి చేసిన గురువులను మనం ఎక్కడున్నా ఏ స్థాయిలో ఉన్న వారిని గుర్తు చేసుకుంటూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మనం సమాజంలో ఉద్యోగ వ్యాపార, రాజకీయ, ఆయా రంగాలలో మంచి గుర్తింపు పొంది ఉన్నత స్థాయిలో నిలబడ గలిగామంటే దానికి ఉపాధ్యాయులే కారణమని కొనియాడారు. తల్లిదండ్రుల తర్వాత అంతటి గౌరవ స్థానం కల్పిస్తూ, ఆచార్య దేవోభవ అంటూ గురువుని దైవంతో సమానంగా పూజించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మనకు చదువు చెప్పిన గురువులు ఎదుటపడినా, కనిపించిన వారిని ఆప్యాయంగా పలకరించి పాదాభివందనం చేస్తే అదే మనం వారికి ఇచ్చే గొప్ప గౌరవమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు విద్యను అందించి నేడు ఈ స్థాయిలో ఉండడానికి కారణమైన గురువులను ఆయన గుర్తు చేసుకున్నారు. అలాగే సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, పాల్గొన్నారు...



# విజయవాడ వరద బాధితులకు ఆహార పదార్థాలు పంపిణీ

**అక్షర విజేత, విస్సన్నపేట**

విస్సన్నపేట మండల తహసీల్దార్ లక్ష్మి కళ్యాణి సమక్షంలో అప్పికట్ల కుమార్ ఆధ్వర్యంలో "మాదిగ పేద విద్యార్థుల సహాయ సంఘం మరియు ఉద్యోగుల" సహకారంతో విస్సన్నపేట వారిచే విజయవాడలో వరద బాధితులకు పులిహొర ప్యాకెట్స్, పాలు, బిస్కెట్స్,వాటర్ బాటిల్స్, కొవొత్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అప్పికట్ల కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వరద బాధితుల పట్ల తీసుకుంటున్న శ్రద్ధను చూసి ప్రశంసలు కురిపించారు.తహసీల్దార్ 8 మాట్లాడుతూ ఇలాంటి సమయంలో సహాయ సంఘాలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాద్యాయులు ప్రత్తిపాటి ధనరాజు, నల్లంటి సూరిరాజు, మేశపాం ఆదాం ఉపాధ్యాయులు రంగా, లాము చార్లెస్, మేశపాం రవీంద్ర, ఫిరోజ్,మండల ఆఫీస్ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ మాట.. మాయ తూటా



భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాలని అతలాకుతలం చేశాయి. వ్యవస్థలన్నీ ఎక్కడికి అక్కడి స్తంభించాయి. నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులోనూ ఇలాంటి విపత్తులే జీవనాన్ని వణికించే ప్రమాదం ఉందని ఇప్పటికే ప్రత్యక్షంగా చూసేసాం. ఈసారి మాత్రం వరదల్లో ఎన్నో గ్రామాలు జలదిగ్బంధం కావడం బాధాకరం. విపత్తుగా పరిగణించి తక్షణ సాయం కింద 5500 కోట్లు కోరుతున్నాం.రెండు తెలుగు రాష్ట్రాలు ఆరు రోజులు నుంచి ఎదురుచూస్తున్నా కేంద్రం నుంచి పైసా రాలేదు. మనకే కాదు కేరళ, తమిళనాడు, అసోం, మిజోరం, త్రిపుర, గుజరాత్, నాగాలాండ్లలో వరదలతో నష్టం జరిగింది. కానీ గుజరాత్ ను మాత్రం యుద్ధ ప్రాతిపదికన కేంద్ర బృందాన్ని పంపి పరిష్కారం చేసే మోదీ... ఇతర రాష్ట్రాల్లో విషయంలో అలసతత్వం వహిస్తున్నారు. మనకే కాదు కేరళలో కొండ చర్యలు విరిగిపడి ఘటనలో తక్షణ సాయం కింద 1000 కోట్లు కోరితే దాన్ని కూడా పక్కన పెట్టేశారు. కేంద్రం కంటే కేరళకు తెలుగు రాష్ట్రాల నుంచి మంచి సహాయాన్ని అందించగలిగాం. తెలుగు రాష్ట్రాలపై మోదీ పక్షపాత వైఖరి సరైనది కాదు. రాష్ట్రం నుంచి నష్ట వివరాలు అందినాక బృందాలు బాధిత ప్రాంతాలకు వెళ్ళేవి. కొత్త చట్టం వచ్చాక విపత్తు రాగానే రాష్ట్రాల్లో తిరిగి నష్టాన్ని అంచనావేసి కేంద్రానికి వివరాలు ఇవ్వాలి.కానీ గుజరాత్ కు తప్ప ఏ రాష్ట్రంలోనూ ఈ పద్ధతి కనిపించడం లేదు. జాతీయ విపత్తు గా గుర్తించమని తెలంగాణ నుంచి కోరినప్పటికీ కేంద్ర బృందాలు రాలేదు. ఇది మోడీ మోసానికి నిదర్శనమేనని అనుకోవాలి. అసలు మోదీ సమానత్వం అంటే గుజరాత్ కి పరిమితమా? ఏ రాష్ట్రానికి అయినా నాకు ఒకటే అన్న మోదీ... విపత్తులు వస్తే అవసరమైతే గాలి మోటార్లు పంపిస్తాం అన్నది కేవలం గాలి కబుర్లేనా? మోడీ మాటలు కోటలు దాటుతున్నాయి గాని చేతల మాత్రం గడప కూడా దాటడం లేదు.ఇక పోతే మన రాష్ట్రంలో ప్రతినిత్యం ప్రధాని మంత్రాన్ని జపించే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఉన్న నిధులు వాడుకోవాలి అని ఉచిత సలహాలు ఇస్తున్నారు. కేంద్రం నుంచి నిధులు వచ్చేలా ప్రయత్నించడం చేయలేదు సరే కదా.... రాష్ట్రంలోనా నష్టం పై రికార్డులు, డాక్యుమెంట్లు కేంద్రానికి పంపించాలని తిరిగి రాష్ట్రానికి కిషన్ రెడ్డి లేఖ రాయడం విడ్డూరం. కేంద్రమంత్రిగా ఇలాంటి తీరు సరైనది కాదు. మన గోసను వినేందుకు మోడీకి మనసు ఒప్పడం లేదేమో? ఎందుకంటే జాతీయ విపత్తు నిర్వహణ చట్టం 2005తో %చీణ=ఖీ, ూణ=ఖీ% ఏర్పాటు అయ్యాయి. ఈ సంస్థలకు కూడా కనీస నిధులు ఇవ్వకుండా కేంద్రం నిర్వీర్యం చేస్తుంది. 14,15 ఆర్థిక సంఘం విపత్తుల్లో రాష్ట్రాలకు అండగా ఉండాల్సిన బాధ్యత కేంద్రాన్నిదే అని తేల్చి చెప్పేశాయి. మోదీ తెచ్చిన చట్టానికి మోదీయే తూట్లు పొడుస్తున్నారు. ఇదే కాదు 2020లోనూ వరదలకు 9 వేల కోట్లకు పైగా అడిగితే ఆనాడు నిరాశే మిగిలింది. అసలు మోడీ తెలుగు రాష్ట్రాలపై చేస్తున్న రాజకీయ దాడి ఏమాత్రం సబబు కాదు. వరదల్లో బాధితులకు పరిష్కారం చూపడం విధిగా ఉండాలి. వరదల్లో బురద రాజకీయాలు పక్కన పెట్టి... సమన్వయంతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలి. రాజకీయ పార్టీలు కూడా సమయమనం పాటించాలి. ఐక్యంగా పాటుపడి బాధితులను సమస్య నుంచి బయటకు తెచ్చే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. బాధితులకు భరోసా ఇవ్వడం బాధ్యతగా తీసుకోవాలి.

# వాతావరణం సమతుల్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.......



**అక్షర విజేత కోటనందూరు.**

వాతావరణ సమతుల్యం,పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు గురువారం అన్నారు.రసాయనిక రంగుల వినాయక విగ్రహాల వల్ల జరిగే ముప్పుపై ప్రజలను జాగృతి పరిచేందుకు శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల విద్యార్థులు ముందు వరసలో నిలుస్తారని ఆయన కొనియాడారు.మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసిన శ్రీప్రకాష్ విద్యార్థులు వాటిని ప్రజలకు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నారు.ఇలా తయారు చేసిన మొదటి విగ్రహాన్ని విద్యాసంస్థల ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు తేటగుంట క్యాంప్ కార్యాలయంలో యనమల రామకృష్ణుడి కి బహుకరించారు. ఈకార్యక్రమంలో సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి,అరిగెల నర్సింహమూర్తి,గంట్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**రామసముద్రం సెప్టెంబర్5అక్షర విజేత.**
ఉపాధ్యాయ వృత్తి కి వన్నె తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణ జన్మిదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే గురు పూజోత్సవాన్ని మండలం లోని పాఠశాలలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల ను సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందించారు. మండలం లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలాలకు సంబంధించి ఆర్.బీబీ, చాంగలరాయాచారి,సరస్వతి దేవి, ఈ .నరసింహులు ఎం.కేశవకుమార్, బి జ్యోతి, పి మనోహర్ రాజు , వి, దివాకర్ జెడ్పీ హైస్కూల్ కు సంబంధించి ఎం .నాగరత్నమ్మ,ఎం.గాయత్రీ, ఎస్.అఫ్రోజ్,వి.ఈ. శాంతకుమారి, ఎస్.బాలాజీ,పద్మావతమ్మ,కె.ప్రభాకర్ రావు , ఏపి మోడల్ స్కూల్ కు చెందిన కేపీ నాగరాజు పి జి టి ఎకనామిక్స్ జిల్లా స్థాయిలో ఉత్తమస్కాట్ ఉపాధ్యాయునిగా అవార్డు,జి. విజయలక్ష్మి, కాస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ మస్తాన్ బీ లు ఉత్రమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపిక అయినట్లు ఎం ఈ ఓ హేమలత తెలిపారు. వీరికి మదనపల్లెలో జరిగిన గురుపూజోత్సవం సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాష చేతులమీదుగా ప్రశంషాపత్రాలు అందజేశారు.

## జిల్లా సిపిఎం నాయకులు ప్రముఖులు

## పూర్వ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్.ఎస్ కన్నుమూత...



**అక్షరవిజేత,భీమవరం:**
జిల్లా సిపిఎం నాయకుల్లో ప్రముఖులు,పూర్వ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్.ఎస్ మృతిపట్ల సిపిఎం పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ తీవ్ర సంతాపం తెలియజే సింది.జిల్లాకార్యదర్శి బి.బలరాం ఒక ప్రకటన చేశారు. కామ్రేడ్ ఆర్.ఎస్ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో, సిపిఎం ఏర్పడిన తరువాత జిల్లాలో ఉద్యమ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోసించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి కార్యదర్శిగా ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా,రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, ఆల్ఇండియా కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా 1967%-%72 నర్సాపురం శాసన సభ్యులుగా పనిచేశారు. రెండుసార్లు స్వల్ప తేడాతో ఓటమి చెందారు. 1999లో నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థిగా సిపిఎం తరపున పోటీచేశారు. ఘననీయమైన ఓట్లు వచ్చాయి. జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంతోపాటు రైతు,కార్మిక ఉద్యమాల నిర్మాణంలో ముఖ్యపాత్ర పోశించారు. చించినాడ గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. పంచాయితీని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దారు. చించినాడ, కలగంపూడి,కాజ,వైవి లంక పేదల పోరాటానికి కామ్రేడ్ కేతా సూర్యారావుతో కలసి నాయకత్వం వహించారు. భూస్వాములు, పెత్తందార్ల దౌర్జన్యాలు,దాడులు హత్యారాజకీయాలకు వ్యతిరేకంగా జరిగిన చించినాడ పేదల పోరాటంలో ముఖ్యభూమిక పోశించారు.జైలు శిక్ష అనుభవించారు. భూస్వాముల తప్పుడు కేసులతో యావజ్జీవ శిక్షకు గురై రాజమండ్రి జైల్లో నిర్బందించబడ్డారు. ఆతరువాత హైకోర్టు కేసును కొట్టివేసింది. భీమవరం డి.ఎన్.ఆర్ కళాశాల విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించారు. కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ ఆర్.ఎస్ గార్కి సిపిఎం జిల్లా కమిటీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నది. వారి కుటుంభ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెల్పింది. ఆయన ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధతీసుకొని జీవిత చర్మాంకంలో విశేష సేవలు, వైద్య సేవలందించిన కుటుంభ సభ్యులకు సిపిఎం జిల్లాకమిటీ కృతజ్ఞతలు తెల్పింది. అంత్యక్రియలు రేపు 9గంటలకు స్వగ్రామం చించినాడలో జరుగుతాయని తెలిపారు. ప్రముఖులు సంతాపం: సిపిఎం పొలిట్బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరబద్రం, పూర్వ రాష్ట్ర కార్యదర్శి, మాజి ఎం.పి పి.మధు, సిపిఎం రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎం.ఎ గపూర్, వై.వెంకటేశ్వరరావు, మంతెన సీతారాం, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధనా కార్యదర్శి బి.వెంకట్ తీవ్ర సంతాపం తెలియజేశారు. కుటుంభ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## విద్యార్థులు సాధించిన విజయాలు

## అధ్యాపకులకు సంతోషాన్నిస్తాయి...



**అక్షరవిజేత,భీమవరం :**
విద్యార్థులు సాధించిన విజయాలు అధ్యాపకులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సందేశాన్ని ఇచ్చారు . కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ విద్యార్థి బృందం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సిఎస్సి హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుమారు 43 సంవత్సరాల పాటు ఇంజనీరింగ్ అధ్యాపకులుగా విద్యార్థులకు సేవలు అందించి ఎందరినో అత్యుత్తమంగా తీర్చిదిద్దిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ నిపుణులు డాక్టర్ సి నాగబాబేశ్వరరావు ను ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాల దీర్ఘ అనుభవంతో అధ్యాపకునిగా వారు చేసిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని, యువ అధ్యాపకులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏఐఎంఎల్ విభాగం ఇంచార్జ్ హెడ్ డాక్టర్ జి ఎన్ వి జి శిరీష, డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ మహేష్ తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో

## మాల యోధుల జేఏసీ మీటింగు...

**అక్షరవిజేత,భీమవరం:**
ఈరోజు భీమవరం జేఏఎస్ ఆఫీసులో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల యోధుల జేఏసీ మీటింగు జరిగినది ఈ కార్యక్రమంలో భవిష్యత్తు కార్యచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకుని దాని ప్రకారం ముందుకు వెళ్లాలని నిర్ణయించినారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాళ్లూరి మధు గంట సుందర్ కుమార్ కాటన్ స్టాన్లీ బడుగు అశోక్ పట్టెం సు శుభకర్ తదితరులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ జరగటం చాలా అన్యాయమని కేవలం రాజకీయ కక్షతో ఒక ఒక ఎస్సీ మాదిగకు న్యాయం చేయాలని మిగతా 58 కులాలని తొక్కేయాలని దారిలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నారని ఈ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బలహీనులమైన ఎస్సీలను విభజించి పాలించాలని చూస్తున్నారని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కుట్ర వర్గీకరణ ఆపాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలు ఇంకా తీవ్రంగా చేస్తూ మా హక్కులు మేము సాధించుకుంటామని ప్రసంగించినారు అదేవిధంగా 6.1 నిష్పత్తితో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణ తీర్పును కేంద్ర ప్రభుత్వం ద్వారా పార్లమెంట్ ఆమోదం ద్వారా కొనసమీక్షించాలని ఎస్సీ వర్గీకరణ అనే అంశం చాలా సున్నితమని దానిని దానిని సంపన్న వర్గాలు లో కొంతమంది రాజకీయాలలో కొంతమంది తీర్పుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మా మధ్య గందరగోళాలు సృష్టిస్తున్నారని అది తగదని భవిష్యత్తులో మాల ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు తదితర రాజకీయ లబ్ధి అనుభవిస్తున్న మాలలంతా ఏకమై వర్గీకరణ వ్యతిరేకించాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్ర మంలో బిరుదు గడ్డ రమేష్ బాబు, పాలవెల్లి మంగ, దాన విద్యాసాగర్, మురాల రత్నం రాజు, గరికిముక్కు మేరీ అలీషా,పిల్లి అమూల్యరావు, మైలా శ్రీనివాస్, జి. చంద్రకళ కె. సామ్యూల్ జాన్,బి సుమన్, ఎస్ కోటేశ్వరరావు, జై మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు



## పాము కాటుకు గురైన రైతు మల్లికార్జున

అక్షరవిజేత రాయదుర్గం ప్రతినిధి
గుమ్మగట్ట మండలంలోని ఎర్రంపల్లి గ గ్రామానికి చెందిన మల్లికార్జున (40) గురువారం పాము కాటుకు గురయ్యాడు. మల్లికార్జున ఉదయం తోట వద్దకు వెళ్లి వ్యవసాయ చేస్తుండగా పాము కాటుకు గురైనట్లు తండ్రి నాగన్న తెలిపారు. పాము కాటుకు గురైన మల్లికార్జునకు అస్వస్థత కావడంతో బళ్లారి ఓపిడి హాస్పిటల్ కు తరలించారు.

## పేరం రవీంద్రనాథ్‌కు

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డు

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పేరం రవీంద్రనాథ్కు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డు అందుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఆనం కళాక్షేత్రంలో గురువారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా మండలంలోని పలువురు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మిత్రులు విద్యార్థిని విద్యార్థులు రవీంద్రనాథ్ అభినందించారు.







## వైద్య ఖర్చులు నిమిత్తం తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత దేవరపల్లి**
దేవరపల్లి మండలం దేవరపల్లి పంచాయితీ పరిధిలోని బుచ్చ్యపాలెం గ్రామం లోని పల్లంట్ల ధర్మరాజు అనే యువకుడికి అనారోగ్య కారణంగా హార్ట్ సర్జరీ చేయించుకోలోని నిసహాయ స్థితిలో నిరుపేద కుటుంబం ట్రీట్మెంట్ నిమిత్తం ఇబ్బందులు పడుతున్నాడు గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుని కలవడం జరిగింది. వెంటనే స్పందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మాట్లాడి వెంటనే సీఎం సహాయనిధి ద్వారా నాలుగు లక్షల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం చేయడం జరిగింది.మరోసారి తన మంచి మనసు చాటుకున్న ఎమ్మెల్యే వెంకటరాజుపేదలకు అండగా నిలిచిన మన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గన్ని మని హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## 25 మందిపై కేసు నమోదు




అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి డి. హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామంలో జరిగిన ఘర్షణలో 25 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి బుధవారం తెలిపారు. కల్యం గ్రామంలో మంగళవారం సాయంకాలం 7. 30 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి ఆటోలో తీసుకెళ్లే విషయంలో ఇరువర్గాలకు చెందిన వారు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో మొత్తం కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు.

# ఒకరిన గాయపరిచిన కేసులో ముద్దాయికి జైలు శిక్ష, జరిమానా

**అక్షర విజేత కోటనందూరు.**
భూమి వివాదాస్పద విషయంలో రౌతులపూడి మండలం, బంగారయ్యపేట గ్రామానికి చెందిన కరగాని అప్పారావును ఉప్పంపాలెం గ్రామానికి చెందిన సుర్ల రాంబాబు(ముద్దాయి) అనే అసామి గాయపరచగా తుని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష ,పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. క్రైమ్ నెంబర్ 109/2020 యు/ఎస్ 324 ఐపిసి కేసులో అప్పుడు ఎస్సై ఎం అశోక్ సుర్ల రాంబాబు అనే అసామిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా ఈరోజు తీర్పు వెలువరించారని ఎస్ఐ తెలిపారు.




# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా చెల్లారావు

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కోటనందూరు గ్రామానికి చెందిన దాడి చెల్లారావుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు లభించింది. గురుపూజోత్సవం ను పురస్కరించుకొని కాకినాడలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీఈవో పి రమేష్ పాల్గొన్నారు. దాడి చెల్లారావు 1996 సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో కే ఓ అగ్రహారం లో 8 సంవత్సరములు, బొద్దవరంలో 7 సంవత్సరములు ,అల్లిపూడి మెయిన్ స్కూల్లో 3 సంవత్సరములు, అల్లిపూడి ఏబీఆర్ స్కూల్లో ప్రమోషన్ పై





ప్రధానోపాధ్యాయుడుగా కొనసాగుతున్నారు. 29 సంవత్సరంల సర్వీస్ పూర్తి చేసిన ఈయనకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం వలన కోటనందూరు మండల యూటీఎఫ్ నాయకులు ఎస్ కే టి బాబా, దాడి గోవిందు, ఎర్ర పాత్రుడు, పి అర్జున్ రావు, బి వరప్రసాద్ మరియు బంధువులు స్నేహితులు తదితరులు అభినందించారు. ఈ అవార్డు రావడం నాకు ఎంతో ఆనందంగా ఉందని అవార్డు గ్రహీత ఆనందం వ్యక్తం చేశారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా వన మహోత్సవం

**అక్షర విజేత అరకులోయ**
అరకులోయ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వన మహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.బోటనీ విభాగం,జాతీయ సేవా పథకంఆద్వర్యంలో,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ఒక రోజో రెండు రోజులు కాకుండా నిరంతరం ఖాళీ సమయాల్లో కేటాయిస్తూ ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా స్వీకరించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం ప్రారంభిస్తే గ్రామీణ పట్టణ ప్రాంతాలు పర్యావరణ పరిరక్షణతో విరాజిల్లుతాయని ఆయన అన్నారు.ఏవో కార్యక్రమాల రోజు మొక్కలు నాటడం కంటే ప్రతిరోజు ఖాళీ సమయాల్లో మొక్కలు నాటడాన్ని ఓ పనిగా పెట్టుకుంటే పర్యావరణం మరింతగా మెరుగుపడుతుందని ఆయన అన్నారు.కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మొక్కలు నాటడం పై పర్యావరణ పరిరక్షణ పై తరచు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు.కాగా డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు 150 మొక్కలు నాటక ఆ మొక్కలను ప్రిన్సిపల్ వారికే దత్తత ఇచ్చి వాటి పరిరక్షణను చేపట్టాలని పిలుపునిచ్చారు.విద్యార్థినీ విద్యార్థులు కూడా




పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ వన మహోత్సవ కార్యక్రమంలో బోటనీ అధ్యాపకులు బి లచ్చన్న, ఎన్ఎస్ఎస్ పిఓలు నాగబాబు,విజయలక్ష్మి,అనిత కుమారి,ఐకేసి క్యూ కోఆర్డినేటర్ డాక్టర్ కొండబాబు,వైస్ ప్రిన్సిపాల్ పుష్పరాజు, అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుపూజోత్సవంలో ఎంఈఓ త్రినాధరావుకు ఘన సన్మానం

**అక్షర విజేత అరకులోయ**
అరకులోయ మండల కేంద్రమైన అరకులోయ కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం గురుపూజోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో పాల్గొన్న అతిదులు,ఉపాద్యాయులు, ముందుగా సర్వే పల్లి రాధా కృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనముగా నివాళు లు అర్పించారు. అనతరం ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యా శాఖ అధికారి వంతల త్రినాధరావును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి త్రినాధరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నే తీసుకురావడమే కాకుండా దేశ అభివృద్ధిలో విశేష కృషి జరిపిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి రోజున గురుపూజోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఇటువంటి మహనీయుని జన్మదినం రోజున తనకు సన్మానం సత్కారం జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఎందరో విద్యార్థులను ఉన్నతలగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అంటూ ఆయన కొనియాడారు.నేటి నిత్య జీవితంలో తల్లిదండ్రులు దేవత లైతే గురువులు మార్గదర్శకులని ఆయన అన్నారు,మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అనే నానుడి పురాతన కాలంగా వస్తుందని ఆయన అన్నారు.ఈరోజున గురువులను పూజించుకోవడం సాంప్రదాయమని దీన్నే విద్యార్థులంతా ఎంతో చిత్తశుద్ధితో నిబద్ధతతో గురుపూజోత్సవం పాటించడం అభినందనీయమన్నారు.కాగా మండలంలో రవ్వలగూడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి . పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సిహెచ్. కెందు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఉపాధ్యాయులు అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు అంతేకాకుండా విద్యార్థులకు స్వీట్లు బహుమతులు అందజేశారు విద్యార్థులు గురువులును పూజించే రోజు ఇదే కావడంతో విద్యార్థులంతా గురువులకు సగౌరవంగా నమస్కారాలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ బాలుర మహిళ కళాశాలలో కూడా గురుపూజ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయులు దయానిధి, నారాయణ,పద్మ, వర్తక సంఘ అధ్యక్షులు కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం మాకు గర్వకారణం - బొబ్బర రాజు



**అక్షర విజేత / బుట్టాయిగూడెం**
ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కొయ్యలగూడెం మండలంలోని ఉపాధ్యాయుడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చినరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొయ్యలగూడెం మండలం లోని కుంతలగూడెం ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేయుచున్న రాయపూడి వెంకటరమణకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణమని , ఆయన చేసిన సేవలకు రాష్ట్ర ప్రభుత్వం సరైన గుర్తింపు ఇచ్చిందని అభిప్రాయపడ్డారు. ఆయన పాఠ్యాంశాలు చెప్పే తీరు సరళంగా ఉండడం వలన విద్యార్థులు సులభంగా అర్థం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని , కేవలం విద్య బోధనే కాకుండా అనేక సేవా కార్యక్రమాలలో వెంకటరమణ ముందుండేవారిని ఆయన కొని ఆడారు.

# రాఘవాపురం-1 సెంటర్లో పోషకాహార మాసోత్సవాలు



**అక్షర విజేత: చింతలపూడి/రాఘవపురం.**
ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రాఘవాపురం పంచాయతీ పరిధిలోని రాఘవాపురం సెక్టార్లో పోషకాహార మహోత్సవాల సందర్భంగా రాఘవాపురం-1 అంగన్వాడి సెంటర్లో ఐసిడిఎస్ సిడిపిఓ మాధవి ఆధ్వర్యంలో ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం పోషకాహార విలువలను తల్లులకు తెలియచేయడం అని మాధవి అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బొమ్మల ప్రదర్శన కూడా జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామలక్ష్మి, అంగన్వాడీ టీచర్ అంజమ్మ, మల్లేశ్వరి, మంగ, భవాని, కవిత, వరలక్ష్మి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ మట్టి వినాయక పత్రిమలనే పూజించాలి...

## మార్నింగ్ కాఫీ క్లబ్, రక్షదళ్ ఆధ్వర్యంలో

## ఉచిత మట్టి విగ్రహాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే అంజిబాబు...



**అక్షరవిజేత,భీమవరం:**
వినాయక చవితి వేడుకలులో ప్రతి ఒక్కరూ మట్టి వినాయక పత్రిమలనే వాడలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం రెస్ట్ హౌస్ రోడ్ లో రక్షాదళ్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మంగ దొడ్డి మహేంద్ర ఆధ్వర్యంలో 3000 మట్టి వినాయకుడు ప్రతిమలను ఎమ్మెల్యే అంజి బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు..కార్యక్ర మంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రొటోకాల్ చైర్మన్ మల్లి నిడి తిరుమలరావు(బాబీ) ( జనసేన జడ్పీటిసి గుండా జయప్రకాష్ నాయుడు జనసేన రాష్ట్ర నాయుడు, జ నసేన నాయకులు భీమాల శ్రీరామమూర్తి, కొప్పర్తి నరసింహారావు, విజ్జురోతి రాఘవులు, పడమటి రామకృష్ణ జనసేన వెంకటేష్ తాతపూడి రాంబాబు, చల్లా రాము, యాసా అనిల్, కొప్పినీ డి బాబీ రాట్నాల శ్రీనివాసరావు, పిల్లా నారాయ ణమూర్తి, మరాను సాయి, రక్షాదళ్ లీగల్ సెల్ కార్యదర్శి ఉండపల్లి రమేష్ రాంబాబు, త్రిమూర్తులు, పోతల కిషోర్, గరికపాటి చిట్టి సురేష్, పొడ చిన్నా, జిల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.